క్లుప్తంగా

ఎమ్మెల్యే యెన్నంకు శుభాకాంక్షల వెల్లువ



ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డితో షాద్‌నగర్ నాయకులు

షాద్‌నగర్: మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం షాద్‌నగర్ కాంగ్రెస్ నేతలు అభినందనలు తెలిపారు. మహబూబ్‌నగర్ నుంచి హైదరాబాద్ వెలుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని షాద్‌నగర్ శివారులోని రసోయ్ హోటల్ వద్ద నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వెంకట్‌రాంరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు భార్గవ్‌కుమార్‌రెడ్డి, నాయకులు చిల్కమర్రి రవీందర్‌రెడ్డి, జాంగారి రవి, అనిమి గణేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం



హెచ్ఎం మనోహర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

కేశంపేట: విధి నిర్వహణలో ఉద్యోగులకు బదిలీలు సహజమని కొత్తపేట సర్పంచ్ నవీన్ కుమార్ అన్నారు. కొత్తపేట జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు మనోహర్ ఫరూఖ్‌నగర్ మండలానికి బదిలీ అయ్యారు. దీంతో ఆయన్ను బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. హెచ్ఎం మనోహర్ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు నిత్యం శ్రమించేవారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్రీనివాససాగర్, శిరీష, సాయిప్రసాద్, ఎస్ఎంసీ చైర్మెన్ యాదయ్య, కుమార్, యాదయ్య గౌడ్, జగన్‌రెడ్డి, నరేష్‌యాదవ్ పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న జాతర

అనంతగిరి: శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయ కార్తీక మాస పెద్దజాతర ఉత్సవాలు గురువారంతో ముగిస్తున్నట్లు ఆలయ ఈఓ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజల, అనంతరం 11గంటలకు స్వామి వారి పుష్కరిణిలో చక్రతీర్థ ఉత్సవంతో జాతర ముగుస్తుందని ఆయన చెప్పారు. జాతర సందర్భంగా భక్తులు తమ మొక్కులు తీర్చుకునే ప్రక్రియలో భాగంగా ఆలయానికి ఇచ్చిన 12 కోడెల బహిరంగ వేలంపాట మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల రైతులు ఈ వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

విద్యార్థులు సోదరభావంతో మెలగాలి

షాబాద్: విద్యార్థులు సోదరభావంతో మెలగాలని షాబాద్ వైస్ ఎంపీపీ జడలక్ష్మి, సర్పంచ్ సుబ్రమణ్యేశ్వరి అన్నారు. బుధవారం వారు షాబాద్ జెడ్పీహెచ్ఎస్(బాలుర) పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న ఉపాహారాన్ని పరిశీలించి వడ్డించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి పౌరులని ప్రతీ విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులున్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

షాద్‌నగర్‌రూరల్: స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశ్యంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని జడ్చర్ల ఎక్స్‌ప్రెస్ హైవే ప్రైవేటు లిమిటెడ్ సంస్థ మేనేజర్ విశ్వనాథ్‌రాజు అన్నారు. బుధవారం కడియాలకుంట తండాలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ప్రతీ ఒక్కరు వాటర్‌ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సర్పంచ్ బుజ్జి రాజు నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

చేవెళ్ల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. చేవెళ్ల సర్పంచ్ బి శైలజ, కాంగ్రెస్ నాయకులు ఆగిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఆలిండియా అంబేడ్కర్ సంఘం రాష్ట్ర సహాయ కార్యదరిశ మహేశ్, జిల్లా అధ్యక్షుడు బి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్‌లో..

షాద్‌నగర్: అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, రమాదేవి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు: అంబేడ్కర్ ఆశయ సాధనకు నేటి యువత, పాలకులు కృషి చేయాలని కొత్తూరు మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి కోరారు. జనిగ జగన్, మహిపాల్, పాల్గొన్నారు.

కేశంపేట: అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, గుట్టలగడ్డ తండాలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు నివాళిఅర్పించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, యువజన సంఘం సభ్యులు ఎల్లయ్య, మనోహర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి: అంబేడ్కర్ యువజన సంఘం, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా శంకర్‌పల్లి శాక ఆధ్వర్యంలో నివాళ్లు అర్పించారు. సంఘం కార్యదర్శి వెంకటయ్య, రాంచందర్ పాల్గొన్నారు.

షాబాద్: తెలంగాణ జనసమితి చేవెళ్ల డివిజన్ కనీ్వనర్ నాగని రామకృష్ణ, తాళ్లపల్లి అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అక్కమొల అంజయ్య పాల్గొన్నారు. షాబాద్, నాగర్‌గూడ, తాళ్లపల్లి, బోడంపహాడ్, ఏట్ల ఎర్రవల్లి, శేరిగూడ, హైతాబాద్, పోతుగల్, చర్లగూడ తదితర గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు నివాళులర్పించారు. బీఎస్పీ డివిజన్ అధ్యక్షుడు కర్రె శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ పాండు, సర్పంచ్‌లు సుబ్రమణ్వేశ్వరి, ఈదుల కృష్ణగౌడ్, పాల్గొన్నారు.



చేవెళ్ల: నివాళులర్పిస్తున్న సర్పంచ్



చేవెళ్ల: నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు



కేశంపేట: యువజన సంఘం సభ్యులు



షాద్‌నగర్‌లో ప్రతాప్‌రెడ్డి



కొందుర్గులో నివాళి



శంకర్‌పల్లి: అంబేడ్కర్ విగ్రహానికి నివాళి



షాద్‌నగర్‌లో నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు



కొత్తూరు: నివాళ్లర్పిస్తున్న శ్యాంసుందర్‌రెడ్డి

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ



షాద్‌నగర్: పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు



కొత్తూరు: అన్నదానం చేసిన దేవేందర్‌ముదిరాజ్

మొయినాబాద్ రూరల్: మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. బుధవారం గ్రామానికి చెందిన గొల్లపల్లి మైపాల్‌రెడ్డి 18వ మహాపడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి కిష్టమ్మ పూజను ఏర్పాటు చేయగా అన్నదాన ప్రభువుగా గొల్లపల్లి భరత్‌కళ్యాణ్‌రెడ్డి నిర్వహించారు. కేశవ్ గురుస్వామి ఆధ్వర్యంలో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాలధారణ స్వాములు పాడిన పాటలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గురుస్వాములు రాంచందర్, బల్వంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భజన మండలి జంగిరెడ్డి పాడిన అయ్యప్ప పాటలతో అయ్యప్ప మాల ధరించిన స్వాములు నృత్యాలు చేశారు.

కొత్తూరు: కొత్తూరు పట్టణంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో అయ్యప్ప స్వాములకు స్థానిక కాంగ్రెస్ నాయకుడు వీరమోని దేవేందర్‌ముదిరాజ్ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవార్చుకోవాలని కోరారు. నర్సింహ్మా, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో..

షాద్‌నగర్: పట్టణంలోని ఎల్ఎస్ కాలనీలో శ్రీ శివ మారుతీ గీతా అయ్యప్ప మందిరంలో బుధవారం కిషన్‌నగర్ గ్రామానికి చెందిన కుమ్మరి అశోక్ కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. నిర్వాహకులు గోలెపు చంద్రశేఖర్, బసప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మంజు శ్రీ రాఘవేందర్, రేటికల్ నందీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

చివరి వరకు కేసీఆర్ వెంటే..

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్: తన ఊపిరి ఉన్నంత వరకు కేసీఆర్ వెంటే ఉంటానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం మండలానికి చెందిన రాజేందర్‌గౌడ్, మతీన్, వెంకటయ్య ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనపై అభిమానంతో ఓటేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం తనవంతు పాటుపడతానని అన్నారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

మొయినాబాద్‌రూరల్: హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన కాలె యాదయ్యను మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో వెళ్లి సన్మానించారు. బుధవారం మండల పరిధిలోని బాకారం సర్పంచ్ కొత్తపల్లి రాఘవరెడ్డి, ఎన్కెపల్లి ఎంపీటీసీ, వడ్డె రాజు, పెండి బాబు ఎమ్మెల్యే యాదయ్యను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేయాల్సిన అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.